యునానీ మెడికల్ షాప్‌పై డీసీఏ దాడులు

సిటీబ్యూరో, ఫిబ్రవరి 5 (నమస్తే తెలంగాణ): నిబంధనలకు విరుద్ధంగా ఔషధాలపై ప్రకటనలతో కూడిన లేబుల్స్‌ను అంటించి.. విక్రయిస్తున్న ఒక యునానీ ఫార్మసీ దుకాణంపై డ్రగ్ కంట్రోల్ అథారిటీ (డీసీఏ) అధికారులు దాడులు జరిపారు. ఈ దాడుల్లో నిబంధనలకు విరుద్ధంగా విక్రయిస్తున్న యునానీ, హోమియో మందులను సీజ్ చేశారు. బహదూర్‌పురా ప్రాంతంలో ఆర్ఎస్ యునానీ ఫార్మసీ పేరుతో నిర్వహిస్తున్న యునానీ మందుల దుకాణంలో నిబంధనలకు విరుద్ధంగా 'యునిస్టోన్స్' పౌడర్‌ను విక్రయిస్తున్నారు. ఈ ఔషధాల డబ్బాలపై కిడ్నీ, గాల్‌బ్లాడర్‌లోని స్టోన్స్‌ను ఈ పౌడర్ తొలగిస్తుంది' అని లేబుల్స్‌ను అంటించారు. డీసీఏ నిబంధనల ప్రకారం ఏదైనా ఔషధంపై ఈ మందు వాడితే ఈ రోగం తగ్గుతుందని' అనే ప్రకటనలు చేయరాదని అధికారులు పేర్కొన్నారు. అయినా.. నిబంధనలకు విరుద్ధంగా లేబుల్స్ అంటించి విక్రయిస్తున్నారు. ఈ మేరకు సమాచారం అందుకున్న డీసీఏ అధికారులు సోమవారం బహదూర్‌పురాలోని ఆర్ఎస్ యునానీ ఫార్మసీపై దాడులు జరిపి.. మందుల దుకాణాన్ని సీజ్ చేశారు.

మహిళ ప్రాణం తీసిన టిప్పర్

మీర్‌పేట జెడ్పీ రోడ్డులో ఘటన
రోడ్డుకిరువైపులా ఆక్రమణలు
పక్కకు తప్పుకోలేక లారీ చక్రాల కిందకు
జీహెచ్ఎంసీ, ట్రాఫిక్ పోలీసుల నిర్లక్ష్యంపై ప్రజలు ఆగ్రహం
వనస్థలిపురం టిప్పర్ ఘటన మరువకముందే మీర్‌పేటలో మరో ఘటన

సిటీబ్యూరో/బడంగ్‌పేట, ఫిబ్రవరి 5: వనస్థలిపురంలో వేగంగా దూసుకొచ్చిన టిప్పర్ ఢీకొని ఇద్దరు మృతి చెందారు. ఈ ఘటన మరవక ముందే మీర్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలో అతివేగంగా దూసుకొచ్చిన టిప్పర్ మరొకరిని బలిగొంది. జీహెచ్ఎంసీ, ట్రాఫిక్ పోలీసుల నిర్లక్ష్యం వల్లే ఈ రోడ్డు ప్రమాదం జరిగిందనే విమర్శలు వస్తున్నాయి. మీర్‌పేట ఇన్‌స్పెక్టర్ కాశీ విశ్వనాథం కథనం ప్రకారం.. మహబూబ్‌నగర్ జిల్లా బూత్‌పూర్ మండలం మదిగట్ల గ్రామానికి చెందిన లక్ష్మమ్మ(52) తన కొడుకు, కోడలుతో కలిసి హస్తినాపురం సమీపంలోని అగ్రికల్చర్ కాలనీ వైపు వెళ్లారు. అక్కడ తెలిసిన వారి దగ్గర డబ్బులు తీసుకొని.. తిరిగి చంపాపేటకు బయలుదేరారు. కొడుకు, కోడలు వేరే వాహనంపై వెళ్లారు. మరో ద్విచక్ర వాహనంపై ట్రిపుల్ రైడింగ్‌లో తెలిసిన వారితో కలిసి లక్ష్మమ్మ వెళ్తోంది. ఇదే సమయంలో వెనుక నుంచి వేగంగా దూసుకొచ్చిన టిప్పర్ లక్ష్మమ్మ వెళ్తున్న వాహనాన్ని ఢీ కొట్టింది. వెనుక కూర్చున్న ఆమె కిందపడిపోయింది. టిప్పర్ ఆమె పైనుంచి వెళ్లడంతో మృతి చెందింది. మిగతా ఇద్దరికి స్వల్పగాయాలయ్యాయి.

అధికారుల నిర్లక్ష్యంతోనే..:

వ్యాపారులు తమ బోర్డులతో రోడ్డును ఇరువైపులా ఆక్రమించుకోగా, మరో పక్క వాహనాలను పార్కింగ్ చేయడంతో రోడ్డంతా ఇరుకుగా మారింది. ఈ రోడ్డుకు డివైడర్ కూడా లేకపోవడంతో వచ్చిపోయే వాహనాలు ఇష్టానుసారంగా వెళ్తున్నాయి. ఇటీవల ట్రై పోలీస్ కమిషనరేట్ల పరిధిలో ట్రాఫిక్ అస్తవ్యస్తంగా ఉన్నదని సీఎం, డీజీపీ స్థాయిలో ట్రై కమిషనరేట్ పోలీసులతో పాటు జీహెచ్ఎంసీ అధికారులతో సమీక్షా సమావేశాలు నిర్వహించారు. దీంతో రోడ్లకు ఇరువైపులా అక్రమంగా ఉండే పార్కింగులను తొలగించడంతో పాటు విజుబుల్ పోలీసింగ్‌తో ట్రాఫిక్‌ను చక్కదిద్దేందుకు ప్రయత్నిస్తున్నారు.

జీహెచ్ఎంసీ మామూళ్ల దందా..

జీహెచ్ఎంసీ అధికారులు వ్యాపారుల నుంచి నెలవారీ మామూళ్లకు అలవాటు పడటంతో గల్లీలు, రోడ్లపై చిరు వ్యాపారులు, బడా వ్యాపారులు తమ వ్యాపార బోర్డులను ఇష్టానుసారంగా ఏర్పాటు చేసుకుంటున్నారు. జెడ్పీ రోడ్డులో ప్రమాదం జరిగిన చోట టీ అడ్డా అనే ఒక హోటల్ ఉంది. దీంతో అక్కడ వాహనాలు రోడ్డుకు ఒకపక్క పార్కింగ్ చేయగా.. మరోపక్క హోటల్ బోర్డు ఉంది. వెనుక నుంచి టిప్పర్ అతివేగంగా వస్తుండటంతో ద్విచక్ర వాహనదారుడు పక్కకు తీసుకునేందుకు ప్రయత్నించాడు. అయితే, ఒక పక్కన హోటల్ బోర్డులు, వాహనాలు ఉండటంతో పక్కకు తీసుకునే ప్రయత్నం చేసినా అది సాధ్యం కాలేదు. ఇంతలోనే వెనుక నుంచి టిప్పర్ వచ్చి ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టింది. ట్రిపుల్ రైడింగ్ ఉండటంతో వెనుక కూర్చున్న లక్ష్మమ్మ జారి.. లారీ చక్రాల కింద పడి మరణించింది. ఈ ప్రమాదానికి జీహెచ్ఎంసీ నిర్లక్ష్యం, ట్రాఫిక్ పోలీసుల పర్యవేక్షణ లోపమే ప్రధాన కారణమంటూ స్థానికులు మండిపడుతున్నారు.

విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న నార్త్‌జోన్ అదనపు డీసీపీ మధుసూదన్ రావు, మహంకాళి ఏసీపీ రవీందర్, మార్కెట్ సీఐ రామకృష్ణ

మద్యం మత్తులో కత్తితో..

హత్య కేసును ఛేదించిన మార్కెట్ పోలీసులు

నిందితుడి అరెస్టు, రిమాండ్‌కు తరలింపు
వివరాలు వెల్లడించిన నార్త్‌జోన్ అదనపు డీసీపీ మధుసూదన్ రావు

కంటోన్మెంట్, ఫిబ్రవరి 5: ఓ వ్యక్తిని హత్య చేసిన నిందితుడిని మార్కెట్ పోలీసులు అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించారు. సోమవారం నార్త్ జోన్ డీసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అదనపు డీసీపీ మధుసూదన్ రావు, మహంకాళి ఏసీపీ రవీందర్, మార్కెట్ ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ ఈ కేసు వివరాలను వెల్లడించారు. నిజామాబాద్ బోధన్ రోడ్డులోని సారంగపూర్ గ్రామానికి చెందిన మహ్మద్ మోసిన్ ఖాన్ (25) పుట్‌పాత్‌పై జీవనం సాగిస్తున్నాడు. మూడేళ్ల కిందట బతుకుదెరువు కోసం సికింద్రాబాద్‌కు వచ్చిన అతడు గాంధీ ఆస్పత్రి ఎదురుగా ఉన్న పుట్‌పాత్‌పై ఉంటూ.. కాలం వెల్లదీశాడు. తాగుడుకు బానిసైన ఖాన్ గత నెల 20న సికింద్రాబాద్ మార్కెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న యశోద ఆస్పత్రి వద్దకు మద్యం మత్తులో వచ్చాడు. అక్కడ ఓ వ్యక్తితో గొడవ పడ్డాడు. అతడి జేబులో ఉన్న రూ.800 లాక్కొని పారిపోసాగాడు. అతడు పట్టుకునే ప్రయత్నం చేయగా.. ఖాన్ తన వద్దనున్న కత్తితో బాధితుడి ముఖం, శరీరంపై గాట్లు పెట్టి పారిపోయాడు. బాధితుడు రక్తపు మడుగులో పడిపోగా స్థానికులు 100కు కాల్‌చేసి సమాచారమిచ్చాడు. అక్కడికి వచ్చిన పోలీసులు గాయపడిన వ్యక్తిని గాంధీ ఆస్పత్రిలో చేర్పించగానే కొద్ది సేపటికే మరణించాడు. నిందితుడు ఖాన్ కోసం గాలించగా.. నిజామాబాద్‌లో పట్టుబడ్డాడు. ఖాన్ చేతిలో గాయపడిన మరో బాధితుడు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఇదిలా ఉండగా.. ఖాన్ చేతిన గాయపడి మృతిచెందిన వ్యక్తి వివరాలు ఇంకా తెలియరాలేదని పోలీసులు తెలిపారు.

ఇంట్లోకి.. టిప్పర్

మేడ్చల్, ఫిబ్రవరి 5 : రోబో సాండ్ లోడ్‌తో వెళ్తున్న టిప్పర్ ఇంటిలోకి దూసుకొచ్చింది. ఈ ఘటనలో ఒకరి ఇల్లు పూర్తిగా, మరో ఇల్లు పాక్షికంగా ధ్వంసమైంది. ఈ ఘటన మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. రావల్‌కోల్ గ్రామ పరిధిలో ఉన్న క్రషర్ మిషన్ నుంచి రోబో సాండ్ లోడ్‌తో సోమవారం సాయంత్రం టిప్పర్ నగరానికి వెళ్తోంది. మార్గమధ్యలో ఉన్న ఖాసీంబాయి తండా వద్దకు రాగానే వాహనం అదుపు తప్పి, రోడ్డు పక్కన పార్కు చేసిన ఉన్న ట్రాక్టర్‌ను ఢీకొట్టి, వడ్డెర లక్ష్మణ్ ఇంటిలోకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో లక్ష్మణ్‌కు చెందిన రెండు గదులు పూర్తిగా ధ్వంసమయ్యాయి. అలాగే, టిప్పర్ ముందుకెళ్లి శంకర్ ఇంటి గోడను ఢీ కొట్టి, ఆగిపోయింది. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. దీంతో తండా వాసులు ఊపిరి పీల్చుకున్నారు. లక్ష్మణ్ ఇల్లు కూలిపోవడంతో పాటు వస్తు సామగ్రి పూర్తిగా ధ్వంసమైంది. ఈ మేరకు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

పెంపుడు కుక్కను ఢీకొట్టినందుకు..

కాచిగూడ, ఫిబ్రవరి 5: కారు ఢీకొన్ని ఘటనలో పెంపుడు కుక్కకు తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన కాచిగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై డి.సుభాష్ కథనం ప్రకారం.. బర్కత్‌పుర ప్రాంతానికి రాహుల్ సోమవారం కారులో బర్కత్‌పుర చౌరస్తా నుంచి కాచిగూడకు వెళ్తూ.. భూమన్న లైన్‌లో ఓ పెంపుడు కుక్కను ఢీ కొట్టాడు. దీంతో పెంపుడు కుక్క తల, కాళ్లకు తీవ్ర గాయాలయ్యాయి. యజమానురాలు మీనా కుమారి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. రాహుల్‌పై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టినట్టు ఎస్సై తెలిపారు.

భవనం పైనుంచి పడి..

బండ్లగూడ, ఫిబ్రవరి 5: నాలుగో అంతస్తు పైనుంచి పడి ఓ యువకుడు మృతి చెందాడు. ఈ ఘటన అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఇన్‌స్పెక్టర్ పులి యాదగిరి కథనం ప్రకారం.. పశ్చిమ బెంగాల్‌కు చెందిన అబ్దుల్ మన్నాన్ (22) 15 రోజుల కిందట ఉపాధి కోసం హైదరాబాద్‌కు వచ్చి.. సులేమాన్ నగర్‌లో ఉంటున్నాడు. ఆదివారం ఉదయం సులేమాన్ నగర్‌లోని పిల్లర్ నంబర్ 232 వద్ద ఓ భవనంలోకి పని నిమిత్తం వెళ్లి.. ప్రమాదవశాత్తు నాలుగో అంతస్తు పైనుంచి కిందపడిపోయాడు. గాయాలైన అతడిని చికిత్స నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలోనే మృతి చెందాడు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

బాలికపై అఘాయిత్యం..

పదేండ్ల జైలు శిక్ష

రంగారెడ్డి జిల్లా కోర్టులు, ఫిబ్రవరి 5(నమస్తే తెలంగాణ): ప్రేమ పెండ్లి పేరుతో బాలిక (16)పై లైంగికదాడికి పాల్పడ్డ నిందితుడు కస్తాల సతీష్ (23)కు పదేండ్ల జైలు శిక్ష, మూడువందల జరిమానా విధిస్తూ రంగారెడ్డి మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జి పట్టాభి రామారావు తీర్పునిచ్చారు. అదనపు పీపీ కొంగర రాజిరెడ్డి కథనం ప్రకారం.. నల్గొండ జిల్లా మఠంపల్లి చెందిన సతీష్ ఎల్బీనగర్‌లో ఉంటూ ఐస్‌క్రీం ఫ్యాక్టరీలో సూపర్‌వైజర్‌గా పనిచేశాడు. ఎన్టీఆర్ నగర్‌కు చెందిన ఓ బాలిక కొత్తపేటలోని ఓ కళాశాలలో ఇంటర్ చదువుతున్న సమయంలో వీరి ఇద్దరికి ఏర్పడిన పరిచయం ప్రేమగా మారింది. 2016, అక్టోబర్ 19వ తేదీన కళాశాలకు వెళ్లిన బాలిక.. నిందితుడు సతీష్‌ను కలిసి తనకు ఇంట్లో పెండ్లి సంబంధాలు చూస్తున్నారని తెలిపింది. దీంతో బాలికను నేరేడుచర్లలోని తన బంధువుల ఇంటికి తీసుకెళ్లాడు. అక్కడ నుంచి తన అమ్మమ్మ ఇంటికి తీసుకెళ్లి లైంగికదాడికి పాల్పడ్డాడు. దీంతో భయాందోళనకు గురైన బాలిక తిరిగి తన తల్లిదండ్రుల వద్దకు వచ్చి.. జరిగిన ఘోరాన్ని తెలిపింది. బాలిక తండ్రి ఫిర్యాదుతో మేరకు కేసు నమోదు చేసిన ఎల్బీనగర్ పోలీసులు.. నిందితుడు సతీష్‌ను అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించారు. తదుపరి దర్యాప్తు పూర్తి చేసిన అప్పటి ఇన్‌స్పెక్టర్ కాశి రెడ్డి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయగా.. సాక్ష్యాధారాలను పరిశీలించిన న్యాయస్థానం నిందితుడికి శిక్ష విధిస్తూ తీర్పునిచ్చింది.

ఆయాల నిర్లక్ష్యం..

పసి ప్రాణాలతో చెలగాటం

విధుల నుంచి ఆయాల తొలగింపు
మధురానగర్ పోలీసుస్టేషన్‌లో కేసు నమోదు

వెంగళరావునగర్, ఫిబ్రవరి 5 : దిక్కూ మొక్కులేని పసిపిల్లల ఆలనా పాలనా చూసే స్టేట్‌హోం శిశువిహార్ ఆయాలు విధుల్లో తీవ్ర అలసత్వం ప్రదర్శిస్తున్నారు. ఫలితంగా ఇద్దరు చిన్నారులు తీవ్ర గాయాల పాలయ్యారు. విధుల్లో నిర్లక్ష్యానికి బాధ్యులైన ఇద్దరు ఆయాలను ఉద్యోగాల నుంచి ఉన్నతాధికారులు తొలగించారు. డ్యూటీలోకి తీసుకోకుంటే అంతు చూస్తామంటూ ఆయాలు బెదిరింపులకు దిగడంతో ఆ ఇద్దరు ఆయాలపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. మధురానగర్ పోలీసుల కథనం ప్రకారం.. మధురానగర్‌లోని స్టేట్‌హోం ఆవరణలో ఉన్న శిశువిహార్‌లో గత నెల 4వ తేదీన ఆరేళ్ల బాలుడిని మరో బాలుడు తోసేశాడు. దీంతో బాలుడు కిందపడ్డాడు. బాలుడి కంటికి, ముక్కుకు గాయాలయ్యాయి. ఇది గమనించినప్పటికీ ఆయా ఏమి పట్టించుకోనట్టు అక్కడి సీసీ కెమెరాల్లో రికార్డయ్యింది. గాయాలు చూసుకోకపోవడంతో బాలుడి ముక్కు, కన్ను కూడా ఉబ్బిపోయి గాయాలు తీవ్రం కావడంతో బాలుడిని ఉస్మానియా దవాఖానకు తరలించి చికిత్స అందిస్తున్నారు. ఇక మరో ఘటనలో గత నెల 18న నాలుగేండ్ల బాలుడి పురుషాంగాన్ని మరో నాలుగేండ్ల బాలుడు కొరకడంతో తీవ్రగాయమైంది. బాలుడి పరిస్థితి విషమించడంతో నిలోఫర్ దవాఖానకు తరలించి శస్త్ర చికిత్స చేయించారు. పిల్లలు గాయపడిన ఘటనలను కళ్లారా చూసినా.. పట్టించుకోకుండా అలసత్వం ప్రదర్శించారు. ఈ ఘటనలపై అక్కడి అధికారులు జిల్లా సంక్షేమ శాఖ అధికారి అక్కేశ్వర్‌రావుకు సమాచారమిచ్చారు. ఈ రెండు ఘటనలపై మహిళా, శిశు సంక్షేమ శాఖ ఉన్నతాధికారులు సీరియస్ అయ్యారు. బాధ్యులైన ఇద్దరు ఆయాలను విధుల నుంచి తొలగించారు. దీంతో తొలగింపునకు గురైన ఆయాలు శిశువిహార్‌కు చేరుకుని అధికారులతో గొడవపడ్డారు. సెక్యూరిటీ సిబ్బందిని బెదిరించారు. ఉన్నతాధికారుల సూచనల మేరకు అధికారులు మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు మధురానగర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఆర్థిక మోసగాడు చదలవాడ అరెస్టు

సిటీబ్యూరో, ఫిబ్రవరి 5 (నమస్తే తెలంగాణ): ఆర్థిక మోసాలకు పాల్పడుతూ.. కోర్టుకు హాజరుకాకుండా తప్పించుకుతిరుగుతున్న చదలవాడ ఇన్‌ఫ్రాటెక్ లిమిటెడ్ డైరెక్టర్ చదలవాడ రవీంద్రబాబు అరెస్టయ్యాడు. పంజాగుట్ట పోలీస్‌స్టేషన్ నమోదైన కేసులో జారీ అయిన నాన్ బెయిలబుల్ వారెంట్(ఎన్‌బీడబ్ల్యూ)ను సీసీఎస్ పోలీసులతో కలిసి ఎగ్జిక్యూట్ చేశారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, రాజస్థాన్ తదితర రాష్ర్టాలలో నిందితుడిపై సివిల్, క్రిమినల్ కేసులు ఉన్నాయి. నెల్లూరుకు చెందిన రవీంద్రబాబు హైదరాబాద్‌కు వచ్చి మొదట ఉప్పల్‌లో డైరీ ఫామ్ నిర్వహించాడు. దానిని మానేసి, నిజామాబాద్‌కు వెళ్లి ట్రాన్స్‌ఫార్మర్ల కాంట్రాక్టు చేపట్టాడు. ఈ వ్యాపారాన్ని విస్తరిస్తూ ఇతర రాష్ర్టాలలో కూడా కాంట్రాక్టులు తీసుకునే స్థాయికి ఎదిగాడు. ఈ క్రమంలోనే ఎస్‌బీఐ నుంచి రూ. 170 కోట్ల రుణం తీసుకొని ఎగ్గొట్టాడు. దీనిపై సీబీఐ, ఈడీ కేసులు నమోదు చేసింది. ఫైనాన్స్ సంస్థలు, వ్యక్తుల నుంచి మరో రూ. 30 కోట్ల వరకు వసూలు చేసి మోసాలకు పాల్పడటంతో కొందరు బాధితులు ఫిర్యాదు చేశారు. ఇందులో భాగంగా సీసీఎస్‌లో ఒకటి, మరో కేసు పంజాగుట్టలో రూ.40 లక్షల చీటింగ్ కేసు నమోదయ్యింది. పంజాగుట్ట కేసులో కోర్టుకు హాజరు కాకపోవడంతో నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ అయ్యింది. సీసీఎస్‌లోనూ మరో కేసు ట్రయల్ దశలో ఉంది. ఈ నేపథ్యంలో అతడిపై జారీ అయిన నాన్‌బెయిల్‌బుల్ వారెంట్‌తో నిందితుడిని పంజాగుట్ట పోలీసులతో కలిసి అరెస్టు చేసి, కోర్టులో హాజరుపరిచారు.

నిబంధనలకు విరుద్ధంగా..

మెఫంటర్మైన్ సల్ఫేట్ ఇంజక్షన్స్ విక్రయం.. నిందితులను అరెస్టు చేసిన పోలీసులు

సిటీబ్యూరో, ఫిబ్రవరి 5 (నమస్తే తెలంగాణ): నిబంధనలకు విరుద్ధంగా.. ఎలాంటి అనుమతులు కూడా లేకుండా అత్యవసర పరిస్థితుల్లో వినియోగించే 'మెఫంటర్మైన్ సల్ఫేట్' ఇంజక్షన్లను జిమ్ చేసే యువకులకు విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులను శంషాబాద్ ఎస్ఓటీ పోలీసులు అరెస్టు చేశారు. శంషాబాద్ డీసీపీ నారాయణరెడ్డి కథనం ప్రకారం... పహడీషరీఫ్ ప్రాంతానికి చెందిన మహ్మద్ అజాజ్ మోహియుద్దీన్(29) ఏసీ టెక్నీషియన్. జిమ్ చేస్తున్న సమయంలో అతడు 'మెఫంటర్మైన్ సల్ఫేట్' ఇంజక్షన్లు వాడటం వల్ల వాటిపై కొంత అవగాహన వచ్చింది. ఏసీ టెక్నీషియన్‌గా ఆశించిన ఆదాయం రాకపోవడంతో సులువుగా డబ్బు సంపాదించాలని నిర్ణయించుకున్నాడు. ఈ క్రమంలో 'మెఫంటర్మైన్ సల్ఫేట్' ఇంజక్షన్లను విక్రయించాలని పథకం పన్నాడు. ఇందులో భాగంగా తన అనుచరుడైన పహడీషరీఫ్ ప్రాంతానికి చెందిన మహ్మద్ అక్రమ్(25)తో కలిసి జిమ్‌లలో యువతకు 'మెఫంటర్మైన్ సల్ఫేట్' ఇంజక్షన్లను విక్రయించడం మొదలు పెట్టాడు. ఇండియన్ మార్ట్ వెబ్‌సైట్ ద్వారా ఒక్కో ఇంజక్షన్ రూ.200 చొప్పున కొనుగోలు చేసి, మార్కెట్‌లో అదే ఇంజక్షన్‌ను రూ.1500నుంచి రూ.2000 వరకు విక్రయిస్తున్నారు. ఈ మేరకు సమాచారం అందుకున్న శంషాబాద్ ఎస్ఓటీ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణగౌడ్.. శంషాబాద్ లా అండ్ ఆర్డర్ పోలీసులతో కలిసి 'మెఫంటర్మైన్ సల్ఫేట్' ఇంజక్షన్ విక్రయదారులపై దాడులు చేసి, మోహియుద్దీన్, మహ్మద్ అక్రమ్‌ను అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి రూ.2.41 లక్షల విలువజేసే సొత్తు స్వాధీనం చేసుకున్నారు.

షాపింగ్ మాల్ పైనుంచి దూకి..

మూసాపేట, ఫిబ్రవరి 5: షాపింగ్‌మాల్ రెండో అంతస్తు పైనుంచి దూకి మహిళ ఆత్మహత్యకు పాల్పడింది. ఈ ఘటన కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. కూకట్‌పల్లి పోలీసుల కథనం ప్రకారం.. విజయనగరం జిల్లా గద్దపేటకు చెందిన రమణమ్మ(45) మూసాపేట హనుమాన్ చౌక్‌లో నివాసముంటూ.. మూసాపేట వై జంక్షన్‌లోని ది చెన్నై షాపింగ్ మాల్‌లో నాలుగేండ్లుగా హౌస్ కీపింగ్ పని చేస్తున్నది. ఆదివారం రమణమ్మ, తోటి ఉద్యోగుల మధ్య గొడవ జరిగింది. సోమవారం ఉదయం విధులకు రాగా.. సెక్యూరిటీ సిబ్బంది మందలించడంతో మనస్తాపానికి గురైన ఆమె తన కుమారుడికి వాట్సాప్‌లో ఓ మెసేజ్ పంపింది. నేను ఎటువంటి తప్పు చేయలేదు.. నన్ను నమ్ము.. అని మెసేజ్ పెట్టి షాపింగ్ మాల్ రెండో అంతస్తు పైనుంచి దూకి ఆత్మహత్య చేసుకుంది.

రమణమ్మ బంధువుల ఫిర్యాదు మేరకు కూకట్‌పల్లి పోలీసులు ఘటనా స్థలానికి వెళ్లి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ దవాఖాన మార్చురీకి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

BORE WELLS

★శ్రీ వెంకటేశ్వర బోర్‌వెల్స్: 4 1/2 - 800 Fts., 6 1/2 - 2000 Fts., రీబోర్ & ఫ్లషింగ్ రీజనబుల్ ప్రైస్. సంప్ర: శ్రీనివాస్‌రెడ్డి, ఫోన్: 9000193999, 90002 93999. NT-313874

WATER PROOFING

★SRINIVAS WATER PROOFING: Specialist in Walls & Slab Crack Filling, Slab Water Tank Leakage, Old & New Bathrooms, Cellar Pressure Grouting. Warranty for 5 years. We also do Plumbing & Painting Works. Ph: 9912802431. NT-319706

శ్రీ సాయి భవాని వాటర్ ప్రూఫింగ్

★టెర్రస్, సీలింగ్, సైడ్‌వాల్స్, వాటర్ ట్యాంక్, సంప్, బాత్‌రూమ్స్, ఎటువంటి లీకేజ్ అయినా కెమికల్స్‌చే, 10 సం|| గ్యారంటీగా చేయబడును. ఫోన్: 9948270898. NT-319236

PACKERS & MOVERS

★Sri Sai Packers & Movers Local and all over India, Resonable Price. Head Office Nacharam: 27176927, Ameerpet: 9866379391, DSNR: 9666993927, KKP: 9949513929, MP: 9848263927, ECIL: 9666983927. NT-319663

PEST CONTROL

★చెదలు, బొద్దింకలు నివారణ: న్యూ కన్‌స్ట్రక్షన్ ట్రీట్‌మెంట్ 10 సంవత్సరాల గ్యారెంటీ మరియు శానిటైజర్ స్ప్రే కొరకు సంప్ర: 9392468282, 8333030227. NT-319375

GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-319697

TOURS & TRAVELS

★మహాదేవ టూర్స్: 19/04-రామేశ్వరం 24 క్షే||; ★కాశీ యాత్ర-13/03, 23/03, 18/04, 23/04, 04/05, 19/05, 23/05, 02/06; ★ముక్తినాథ్ యాత్ర-28/03, 25/04; ★చార్‌ధామ్-12/05, 23/05, 26/05; ★అమరనాథ్-02/07, 16/07 @ 9908844377. NT-313879

★29/02-రామేశ్వరం, కన్యాకుమారి, అరుణాచలం 10 రో||, 22 యా||; ★16/03-కాశీ, నేపాల్, ముక్తినాథ్; ★06/04-కాశీలో 9 ని||; ★27/04-అష్ట వినాయకులు; ★09/05-భువనేశ్వర్, కలకత్తా, గంగాసాగర్; ★02/06-బద్రీ, కేదార్ యాత్రలకు సంప్ర||: భాస్కరరావు, Ph: 9848486847. NT-313986

FINANCIAL SERVICES

★ఫైనాన్షియల్ సర్వీస్ మీ యొక్క కొత్త & పాత JCB, కార్, లారీలు, హిటాచి, బోర్‌వెల్ వాహనములకు లోన్స్ & ఇన్సూరెన్స్ చేయించబడును. 9848797778 / 9676795571. NT-311522

INVESTMENT

★ప్రముఖ రియల్ ఎస్టేట్, బిల్డర్స్ & INFRA కంపెనీకి పెట్టుబడి కావలెను. Monthly Returns & Land రిజిస్ట్రేషన్ చేయబడును. Ph: 8464919899. NT-319186

PLOT FOR SALE



★100 ఫీట్ల రోడ్ ఫేసింగ్‌తో HMDA & RERA వెంచర్ @ ఆదిభట్ల TCS, కొంగరకలాన్ ఫాక్స్‌కాన్, రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌కు దగ్గరలో విల్లా ప్లాట్లు కలవు. 9052096001. NT-319348

★షాద్‌నగర్ టౌన్‌కి అతి సమీపంలో తక్షణ గృహ నిర్మాణానికి అనువైన DTCP/RERA (LP. 226/2023/H) వెంచర్‌లో అన్ని సదుపాయాలతో డైరెక్ట్ కంపెనీనందు ప్లాట్లు గజం: 7,499/- & 9,999/-. ఫ్రీ విజిట్‌కై: 8897390163. NT-319813

★కడ్తాల్ Nr. ఫార్మాసిటీ దగ్గరలో DTCP వెంచర్ గజం: 9,990/- యాదాద్రికి సమీపంలో గజం: 5,490/-, 8,990/- (DTCP), యాచారం దగ్గరలో DTCP Rs. 8,990/-. 25% పేమెంట్ చేసిన వారికి అన్ని వెంచర్లకు 10 గ్రా|| గోల్డ్ ఫ్రీ. Ph: 9908305232. NT-319707

LAND FOR SALE

★అగ్రికల్చర్ ల్యాండ్ ఫర్ సేల్: 1 ఎకర @ బోనగిరి యాదాద్రి జిల్లా, నియర్ వివేరా హోటల్ ప్రక్కన. సంప్రదించండి: 9848031695, 6303237570. NT-313882

FLAT FOR SALE

★2BHK W/F Ground Floor, 1137 Sft., 35.1 Sq.yds. UDS, Semi Gated 6yr. Old. Price-88LK, Slightly Negotiable @ Masjidbanda, Kondapur, Ph.No. 8978982622 & 9000321789. NT-319817

HOUSE FOR SALE

★HMDA Layout INDP Houses 167 Sq.yds. 72L, 1290 Sft. Ready to occupy, WGL H/W, Annojiguda, ORR Service Rd. to 500 Mters. at Ghanapur. 9348101666 / 9966066662. NT-313881

WANTED

★NCC Directorate Officers Mess is looking for One Clerk / Accountant, Two Cooks (Who can prepare all types of Food) and One Waiter. Appplications to be submitted by 20 Feb., 2024. Contact No. 9501667912. NT-311072

★పెట్టుబడి లేకుండా రోజుకు 4 గంటలు పని చేసి నెలకు 30 వేలపై సంపాదన కొరకు Insurance, Chits, Real Estate Agents, House Wifes, Rtd., Freshers also. M/F, P/F. సంప్ర: 9392164556. NT-319367

★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073. NT-319429-All

WANTED TEACHERS

★Wanted Teachers: Primary All Subjects Higher Biology, Physics, Chemistry, English, Social, Reputed School in Ramanthapur. We want Full Time Teachers. Ph: 8498088747 / 6300961342. NT-5778

లేడీ టెలికాలర్స్

★ఏ.ఎస్.రావ్ నగర్ నందు పని చేయుటకు ''లేడీ టెలికాలర్స్'' కావలెను. జీతం: 10K-12K + ఇన్సెంటివ్స్, వయస్సు: 25-35 సం||లు. హౌస్‌వైఫ్స్ కూడా అర్హులే. Ph: 6303919015. NT-313992

టైలర్స్ & కట్టింగ్ మాస్టర్స్

★యూనిఫామ్స్ స్టిచ్చింగ్ చేయుటకు అర్జెంటుగా "టైలర్స్" మరియు ''కట్టింగ్ మాస్టర్స్'' కావలెను. మంచి రేటు ఇవ్వబడును. CMK యూనిఫామ్స్, న్యూ మారుతినగర్, కొత్తపేట. ఫోన్: 9346127174, 9393109500. NT-319360

MACHINE FOR SALE

★బ్రాండెడ్ సుగర్ కేన్ జ్యూస్ మెషీన్ సేల్ అండర్ వారంటీ 100% 304 స్టెయిన్‌లెస్ స్టీల్ & వేస్ట్ కలెక్షన్ బాక్స్‌తో అమ్మకానికి కలదు. 9841590596. NT-319821

SCHOOL BUILDING LEASE

★(G+3) Area 700 SqYds, 10567 Sft (Each Flr 2561 Sft), 16 Rooms, Play Ground, Chaitanyapuri, Next to Chaitanyapuri P.o., Dilsukhnagar, call: 8978705857, 9581455855. NT-319675

CHANGE OF NAME

★I, TYALAPALLI MAMATHA, D/o. Tyalapalli Vaikuntam, R/o. H.No. 3-125/40/7, NIN Colony, Boduppal, Medipally, Medchal Dist. Changed My Name to KATARAP MAMATHA and My Husband Name was wrongly mentioned in My Passport, needed to be Changed from RAVI KATARAM to KATARAP RAVI KUMAR. NT-319696

★I, JETHE BALRAJ, S/o Jethe Hanraj, R/o. H.No. 7-1-171, Maruti Veedhi (ALO), Rama Lodge, Sec-bad, Hyd-03, Telangana, declare that Name of mine and My Wife has been wrongly written MANOJ and ARCHANA in My Minor Daughter J.DEEKSHA, Age 15 years, Birth Certificate Registration No. 6581. The actual Name of mine and My Wife is JETHE BALRAJ and JETHE ARCHANA. NT-319394

★I, MOGILI MABUSUBHANI, S/o. Venkateswarlu, R/o. H.No. 7-46, Ganganna-palem, Chilakaluripeta Mandalam, Guntur District, Andhra Pradesh, Pin-522 611, have Changed My Name as MOGILI SUBHASH. NT-319380

★I, SUNTHWAL KOMAL, W/o. Sunthwal Pavan Kumar, R/o. H.No. 12-10-820, Medibavi, Seethaphalmandi, Secunderabad, Hyderabad, TS-500 061. Changed My Name as "SHARMA KOMAL". NT-319373

★I, RACHAKONDA MALLAIAH GOUD, S/o. Rachakonda Venkaiah, R/o. 2-110, Gajularamaram Village, IDA Jeedimetla-500 055. Changed My Name as: Rachakonda Mallaiah. NT-319381

CHANGE OF NAME

★I, BWANABOYINA Venkateswara Rao, S/o. Bhimanaboina Dharma Raju, R/o. 8-3-988/16, F 302, SBH Colony, Yellareddyguda, Hyd-500 073. Changed My Name as: BHIMANABOINA VENKATESWARA RAO. NT-311523

★I, KAPARABOINA LAXMINARAYANA, S/o. Kolli Yellaiah, R/o. Flat No. 105, Block-2, Sri Sai Ram Gardens,Yousufguda, Hyd-500 045. Changed My Name as: KOLLI LAXMINARAYANA. NT-311523

★I, RAMU ARRU, S/o. Babu Rao Surabhi, R/o. Flat 601, Sreenidhi Classic, Sardar Patel Nagar, KPHB, Kukatpally, Hyderabad-500 085, Telangana, that I have Changed My Name to RAMRAO SURABHI for all future purposes. NT-319383

★I, SHARFUDDIN KHAN SHARFUDDIN KHAN ABDUL HAMEED KHAN (Old Name), R/o. H.No. 13-6-437/A/88/1, Indira Nagar, Khader Bagh, Hyderabad-500 008. I have Changed My Name as SHARFUDDIN KHAN (New Name), S/o. Abdul Hameed Khan for all purposes. NT-311073

★I, REZWANA BEGUM (Old Name), Occ: Govt. Employee, R/o. H.No. 13-6-437/A/88/1, Indira Nagar, Khader Bagh, Hyderabad-500 008. I have Changed My Name as REGZONA BEGUM (New Name), W/o. Sharduddin Khan for all purposes. NT-Par

LOST

★I, VEERAMUSTI APOORVA, D/o. Veeramusti Venkateswarlu, R/o. 2-19-79/81 & 86P/FF, Balaji Enclave, Road No. 2, North Kalyanpuri, Uppal, Hyderabad-39, T.S. have Lost My Original Passport No. N6862602 while taking xerox at Uppal. If found, Ph: 9000541542. NT-96477

★I, GUNTURI NAGARAJU, S/o. Satti Raju Gunturi, P.No. 552/P, Subhash Nagar, IDA Jeedimetla, Quthbullapur (M), Medchal-Malkajgiri District. Lost My Original Passport No. S0648199 while traveling Hyderabad to Tirupathi on 28/1/2024. If any body found, Call: 7093148929. NT-96478

★I, SYED AFZAL MEHDI, S/o. Syed Mohammed Mehdi, R/o. H.No. 6-189, Mehedi Garden, Shamshabad (V&M), R.R. Dist., T.S. That I have Lost Regd. Sale Deed Doct.No. 9093/2021, Dated 25-11-2021, Regd. at SRO Shamshabad, Lost on Dated 25-12-2023 at Narkhuda Bus Stop area. If any found, please Call: 9849494556. NT-Par

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
4 లైన్లకు రూ.400/- (5% GST అదనం) ప్రతి అదనపు లైనుకు రూ.75/-
పూర్తి వివరాలకు: 'నమస్తే తెలంగాణ' ప్రధాన కార్యాలయం, #8-2-603, 1/7, 8 & 9, Krishnapuram, Rd. No.10, Banjara Hills, Hyderabad-34. Cell: 9848077857
చిక్కడపల్లి, సికింద్రాబాద్ : 9182777202
మల్కాజిగిరి, E.C.I.L: 9182777125
అమీర్‌పేట్, మెహిదీపట్నం : 9182777126
ఉప్పల్, తార్నాక : 9182777806
L.B.నగర్, వనస్థలిపురం : 9182777209
దిల్‌సుఖ్‌నగర్ : 9182777805
B.N.రెడ్డి నగర్, సంతోష్‌నగర్ : 9182777204
కూకట్‌పల్లి, బాలానగర్ : 9182777205